Processing Units at village level in 33 locations initially in a decentralized manner. The lands of Mega Seed Park and the climate prevailing in the locality is more suitable for Seed Production. The Mega Seed Park is effectively being utilized for the Production of Foundation Seed and Certified Seed in important Crops viz. redgram, soyabean, paddy, groundnut, bengalgram, millets. The Seed Produced in the Mega Seed Park is being Utilized state wide for further seed multiplication and distribution to farmers through Dr. YSR RBKs.

b) The lands of Mega Seed Park and the climate prevailing in the locality is more suitable for Seed Production and conduct of the varietal trails. It is also proposed to establish Agriculture Research Institute in the Mega Seed Park having components of Advance Seed Research and Technology Centre, AICRP Centre, Hybrid/Varietal Development Centre, Seed Gene Bank etc. for better utilization of the Mega Seed Park facility for the benefit of the Farmers of the State.

TRIBAL WELFARE SCHEMES

Q.No.1994

SARVASRI/SMT. TELLAM BALA RAJU, SMT VISWASARAYI KALAVATHI, CHETTI PALGUNA, NAGULAPALLI DHANALAKSHMI, KOTTAGULLI BHAGYA LAKSHMI, MLAs.

Will the DEPUTY CHIEF MINISTER (TRIBAL WELFARE) be pleased to state:

(a) The steps taken by the Government for strengthening and implementation of the schemes for welfare of Tribals;

(b) The particulars of expenditure incurred by the Government on the welfare and development of Tribals from 2019 onwards; and

(c) The details of expenditure for the period 2014 to 2019?

HON'BLE DEPUTY CHIEF MINISTER FOR TRIBAL WELFARE (SRI RAJANNA DORA PEEDIKA):

(a) Yes Sir,

The Tribal Welfare Department is taking steps to implement Government flagship pragramme of NAVARATNALU, schemes for the Educational Advancement, activities to improve health status, infrastructure development, Socio-Economic Development through livelihood and skill development activities, Welfare and RoFR activities in the State for the all round development of the 27.39 Lakh Tribals including (11) PVTG communities.

The Government is implementing various schemes viz., Jagananna Ammavodi, Jagananna Vasati Deevena, Jagananna Vidya Deevena, Jagananna Videsi Vidya, YSR Rythy Bharosa, YSR Sunna Vaddi Panta Runalu (farmers), Dr. YSR Free Crop Insurance, Input Subsidy to Farmers,

Matsyakara Bharosa, YSR 'Sunna' Vaddi (SHGs), YSR Pension Kanuka, YSR Cheyutha, YSR Aasara, YSR Bhima, YSR Netanna Nestam, Jagananna Chedodu, YSR Vahana Mitra, MSME Restart, Jagananna Thodu and others like distribution under RoFR Pattas, Schemes through Girijan Co-operative Corporation like procurement of Minor Forest Produce and Agriculture products and pooling of Coffee under Paderu Coffee Project etc. for the welfare of Tribals.

(b) Total ₹20,169Crs of amount was spent for the welfare of Tribals since 2019 to till date under various schemes.

(c) Total ₹5779.21Crs of amount was spent for the welfare of Tribals during 2014-19 under various schemes.

The details of the scheme/Program wise expenditure made during 2014-2019 are furnished. The details are placed on the table of the house.

LAQ No.1994 (Starred)
The details of expenditure for the period 2014 to 2019

Sl. No.	Name of the scheme/programme	2014-2019		
		No. of beneficiaries	Units	Amount (Rs. Crs.)
1	2	3	4	5
1	Construction of Buildings for Integrated Res Schools (RIDF)	355	Number	103.56
2	Construction of Roads under NABARD Programmes (RIDF)	65	Kms	34.51
3	Drinking Water and Sanitation in TW EduInstns (SDS)	1,692	Number	73.74
4	Educational Infrastructure (SDS)	1,715	Number	207.15
5	Buildings for schools complexes	100	Number	44.41
6	Construction & setting up of New Tribal Inst at Vizag	2	Number	0.70
7	Construction of Buildings for Ashram Schools, Boys Hostels, Girls Hostels & VTIs		Number	6.81
8	Construction of Godowns/Storage Points (RIDF)	69	Number	2.19
9	Construction of High School in RIAD Areas	2	Number	0.56
10	Conversion of Hostels into Residential Schools	99,611	Students	851.70
11	Educational Institutions	6,02,268	Students	2324.84
12	Electrification of ST Households, Pumpsets and to install Transformers in TW EdnInstns	2,127	Number	25.00
13	Establishment of Plain Area Tribal Dev Agency	1,931	Number	18.33
14	GiriputrikaKalyanaPathakam	8,037	Number	62.13
15	Grants under Proviso Art 275(1)	5,43,832	Number	249.44
16	Hospitals and Dispensaries	0	Number	0.12
17	Hostel Buildings for 8 Degree colleges in RIAD Areas	0	Number	0.17
18	Implementation of Protection of the Forest Right Act	72,291	Number	15.58
19	Monetary Relief and Legal aid to victims of atrocities of STs	0	Number	0.05
20	Pre Matric Scholarships (BAS)	37,193	Students	100.03
21	Pre Matric Scholarships for Day Scholars	29,939	Students	3.29
22	Promotion of Intercaste Marriages /YSR Kalyana	1,224	Number	9.74
23	Providing Quality Education for STs	0	Number	3.33
24	Reimbursement of Electricity Charges	14,92,528	Number	150.15
25	Residential Jr colleges for Girls in RIAD Areas (SDS)	8	Number	2.12
26	Roads maintenance grant under 13th Finance Commission	0	Number	2.59
27	Schemes under Tribal Area Sub Plan (ACA)	0	Number	33.76
28	Schemes under Article 275 (ACA)	0	Number	9.71
29	Support to TCR & TI	0	Number	0.95

Sl. No.	Name of the scheme/programme	2014-2019		
		No. of beneficiaries	Units	Amount (Rs. Crs.)
1	2	3	4	5
30	Support to TCR & TM	0	Number	28.40
31	VanabandhuKalyanaYojana	98,432	Number	15.08
32	PedarikamPaiGelupu (OBMMS)	39,906	Number	284.80
33	SCA to TSS	1,87,852	Number	79.14
34	CCDP	1,59,416	Number	137.81
35	Innovative & Special Projects	1,04,201	Number	88.20
36	Energisation	1,427	Number	14.27
37	Rejuvenation/ Development of Coffee Plantations	1,28,247	Acres	109.39
38	NSTFDC	793	Number	50.09
39	Land Purchase Scheme	158	Number	9.22
40	Skill Development	87,889	Number	71.99
41	NTR Vidyonnathi	910	Number	12.44
DBT				
42	Pre- Matric Scholarships	1,30,053	Students	49.48
43	Post-Matric Scholarships	3,24,353	Students	492.24
	Total	41,58,626		5,779.21

15TH FINANCE COMMISSION GRANTS TO GRAM PANCHAYATS

Q.No.1964

SARVASRI/DR.NIMMALA RAMANAIDU, ANAGANI SATYA PRASAD, NIMMAKAYALA CHINARAJAPPA, YELURI SAMBASIVA RAO, PAYYAVULA KESHAV, ATCHANNAIDU KINJARAPU, MLAS.

Will the Finance Minister be pleased to state:

a) The year-wise details of funds released for the Gram Panchayats as per the recommendations of 15th Finance Commission from 2019 to till date in the state.

b) The reasons for the diversion of the said funds by the Government; and

c) The steps taken by the Government to reallocate those funds to the Panchayats?

HON'BLE MINISTER FOR FINANCE (SRI BUGGANA RAJENDRANATH):

a) Sir, the details of grants released to the gram panchayats, as per the recommendations of the 14th & 15th Finance Commission, for the period from 2019 to 19-09-2023, are as detailed hereunder;

(₹in crore)

S.No	Finance Commission	Year	Amount recommended by 15th FC	Amount released by GoI	Amount released by GoAP
1	14th Finance Commission	2019-20	2622.13	2336.56	2336.56
2	15th Finance Commission (Interim Period)	2020-21	1837.5	1837.5	1837.5
3	15th Finance Commission	2021-22	1357.3	1338.52	1338.52
4	15th Finance Commission	2022-23	1407.00	689.3*	689.3
5	15th Finance Commission	2023-24(till date)	1421.7	0.00	0.00
		Total	**8645.63**	**6201.88**	**6201.88**
	*2nd instalment amount is yet to be released by Government of India.				

b) Does not arise.

c) Does not arise.

వాయిదా తీర్మానం (ADJOURNMENT MOTION):

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్‌ను గురించి సభ్యులు డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి తదితరులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

ఉ.11.10

("ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం సైకో రాజ్యం" "జగన్‌రెడ్డీ, కక్షపూరిత రాజకీయాలు మానుకో" "జగన్‌రెడ్డి ప్రైవేటు సైన్యంలా సీఐడి" అని రాసి ఉన్న ప్లకార్డులను పట్టుకుని తెలుగుదేశం పార్టీ సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేయసాగారు.)

శ్రీ టి.జె.ఆర్.సుధాకర్‌బాబు(మైకు లేకుండా): నోరు అదుపులో ఉంచుకోండి.

(అంతరాయం)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్(SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, ఈవిధంగా తెలుగుదేశం పార్టీ సభ్యులు మీ పోడియం దగ్గరకు రావడం చాలా అన్యాయం. గ్లాస్ పగులకొట్టడం

లాంటివి చేస్తున్నారు. ఇలాంటివి చేయడం ఇంచుమించు ఒకరకమైన క్రిమినల్ చర్య. వారు అడిగిన వాయిదా తీర్మానం గురించి వారు సరైన ఫార్మాట్‌లో వస్తే చర్చించడానికి వారు అడిగిన దానికంటే ఎక్కువ సమాచారం ప్రభుత్వం తెలియజేస్తుంది. దుర్భాషలాడడం, నోటికి వచ్చినట్లు మాట్లాడడం చాలా అన్యాయం. వారు చేసిన హింసాత్మక చర్యలు సభా సంప్రదాయానికి విరుద్ధంగా ఉన్నాయి. వారిలో అనుభవం ఉన్న వారు కూడా ఈ విధంగా ప్రవర్తిస్తున్నారు. ఇది చాలా అన్యాయం. బీఏసీ సమావేశానికి వారు వస్తే మాట్లాడదాము.

ప్రతిపక్ష పార్టీ సభ్యుల సస్పెన్షన్ (SUSPENSION OF OPPOSITION PARTY MEMBERS):

MR.SPEAKER: "That under Sub Rule (4) of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Members are suspended from the service of the House for the entire session".

1. Sri Anagani Satyaprasad
2. Sri Kotamreddy Sridhar Reddy

వారిద్దరినీ బయటకు తీసుకువెళ్లవలసినదిగా కోరుతున్నాను.

(చంద్రబాబునాయుడుగారిపై అక్రమకేసులు ఎత్తివేయాలని, పెట్ కంపెనీల సృష్టికర్త జగన్‌రెడ్డి అని రాసి ఉన్న ప్లకార్డులు ప్రదర్శిస్తూ తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేశారు.)

(తీవ్ర అంతరాయం, సభ్యుల మధ్య వాగ్వాదాలు)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, వారు దొంగతనం, దోపిడీ గురించి మాట్లాడుతున్నారు. ఎవరు దొంగలు, ఎవరు దోపిడీ చేశారనేది చర్చలో తెలుస్తుంది. తమరు వారిని రూల్స్ ప్రకారం ఎప్పుడు చర్చకు అనుమతిస్తే అప్పుడు కూలంకషంగా మాట్లాడి ఎవరు దొంగలో, ఎవరు దోపిడీ చేశారో, ఎవరు ఎవరి భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారో చర్చించడానికి మేము రెడీగా ఉన్నాము. ఊరికే తొడకొట్టడం, మీసం తిప్పడం కాదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ పయ్యావుల కేశవ్ సభలో తమ సెల్‌ఫోన్‌లో వీడియో తీయసాగారు.)

శ్రీమతి ఆర్.కె.రోజా (మైకు లేకుండా): సార్, సెల్‌లో వీడియోలు తీస్తున్నారు.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING): Sir, I beg to move:

"That under Sub Rule (2) of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I request, that the following

Members may be suspended from the service of the House for today i.e. 21st September, 2023".

1. Dr.Bendalam Ashok
2. Sri Kinjarapu Atchannaidu
3. Sri Nandamuri Balakrishna
4. Smt. Adireddy Bhavani
5. Sri Gorantla Butchaiah Chowdary
6. Sri Nimmakayala China Rajappa
7. Sri P.G.V.R.Naidu
8. Sri Gadde Rama Mohan
9. Dr. Nimmala Ramanaidu
10. Sri Manthena Ramaraju
11. Sri Gottipati Ravikumar
12. Sri Eluri Sambasiva Rao
13. Dr.Dola SriBala Veeranjaneya Swamy
14. Dr. Undavalli Sridevi
15. Sri Velagapudi Ramakrishna Babu

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): వీడియోలు తీయవద్దు. What is this? Useless fellow, videos are prohibited, వారిని తీసుకెళ్లండి?

(సైకో జగన్ డౌన్ డౌన్ అని తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించారు.)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, రూల్స్‌కు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్న వారిని సమావేశాలు మొత్తానికి సస్పెండ్ చేయాలి. మీరు వీడియో తీయవద్దని చెబుతున్నా తెలుగుదేశం పార్టీ వారు వీడియోలు తీయడం చాలా తప్పు. అది చాలా అన్యాయం. దయచేసి వారిపై తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

(తీవ్ర అంతరాయం)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): అందరూ కూర్చోండి.

(సైకో జగన్ నశించాలి అని తెలుగుదేశం పార్టీ సభ్యులు ప్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చేయసాగారు.)

MR SPEAKER: Motion moved. Now, the question is:

"That under Sub Rule (2) of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I request, that the following Members may be suspended from the service of the House for today i.e. 21st September, 2023".

1. Dr. Bendalam Ashok

2. Sri Kinjarapu Atchannaidu
3. Sri Nandamuri Balakrishna
4. Smt. Adireddy Bhavani
5. Sri Gorantla Butchaiah Chowdary
6. Sri Nimmakayala China Rajappa
7. Sri P.G.V.R.Naidu
8. Sri Gadde Rama Mohan
9. Dr. Nimmala Ramanaidu
10. Sri Manthena Ramaraju
11. Sri Gottipati Ravikumar
12. Sri Eluri Sambasiva Rao
13. Dr.Dola SriBala Veeranjaneya Swamy
14. Dr. Undavalli Sridevi
15. Sri Velagapudi Ramakrishna Babu

Those who are for the motion, Please say “Aye”

Those who are against, Please say “No”

“Ayes” have it, “Ayes” have it.

The motion is carried and the Members named are suspended from the service of the House for today i.e. 21st September 2023.

(అంతరాయం)

MR.SPEAKER: “That under Sub Rule (4) of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Member is suspended from the service of the House for the entire session”.

1. Sri Payyavula Keshav

(అంతరాయం)

శ్రీ షేక్ అంజాద్ భాషా బేపారి (SRI SHAIK AMZATH BASHA BEPARI): అధ్యక్షా, ఈరోజు ఉదయం నుండి శాసనసభలో జరిగిన తీరు చూస్తుంటే బాధగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు సంబంధించి ఎన్నో సమస్యలు ఉన్నాయి. పవిత్రమైన ఈ శాసనసభలో ప్రజలకు సంబంధించిన అనేక అంశాలపై చర్చ జరగాల్సిన పరిస్థితులలో తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు దాడిచేయడానికి ఏవిధంగా మీ ముందుకు వచ్చారో ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలంతా చూశారు. శాసనసభ స్పీకర్ స్థానాన్ని అగౌరవపరుస్తూ, ప్రభుత్వానికి సంబంధించిన అస్తులకు నష్టం చేసే విధంగా ప్రవర్తించారు. సభలో ఉన్న సభ్యులను ఉసిగొల్పడానికి మీసాలు మెలివేయడం, తొడలు కొట్టడంలాంటివి చేసి సభలో భయానక వాతావరణాన్ని సృష్టించాలనే దురుద్దేశంతో తెలుగుదేశం పార్టీ సభ్యులంతా సభకు వచ్చారు.

అధ్యక్షా, ఒక అవినీతిపరుడు జైలులో ఉంటే వారి గురించి ఇక్కడ సభ్యులంతా గొడవ చేస్తున్నారు. అతను రాష్ట్ర ఖజానాను దోచుకున్న వ్యక్తి. పేద విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్ ఇచ్చి,

వారికి ఉద్యోగవకాశాలు కల్పిస్తామని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ స్కామ్‌లో పూర్తి ఆధారాలతో దొరికిపోవడంతో జైలుకు పంపించడం జరిగింది. కచ్చితంగా వారిపై తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రజల ఆలోచనల్ని మళ్లించాలనే దురుద్దేశంతో వారి ప్రవర్తన చాలా బాధాకరమని తెలియజేసుకుంటున్నాను. ప్రజల సమస్యలను చర్చించే ఈ వేదికలో ఈ విధంగా జరగడంతో ఈ సమావేశాలు జరిగినంతవరకూ తెలుగుదేశం పార్టీ సభ్యులను సస్పెండ్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

(ఆందోళన చేస్తున్న తెలుగుదేశం పార్టీ సభ్యులపైకి వైసీపీ సభ్యులు దూసుకురావడంతో ఇరు పక్షాల మధ్య వాగ్వాదం చేటుచేసుకుంది. దానితో సభలో కొంత గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.)

(సభలో ఆందోళన చేస్తున్న తెలుగుదేశం పార్టీ సభ్యులను మార్షల్స్ బయటకు తీసుకువెళ్లారు.)

MR.SPEAKER: Now, Tea Break

(తేనీటి విరామం కొరకు సభ ఉ. గం.11.20ని.లకు వాయిదా వేయడమయింది.)

మ.12.20

(విరామానంతరం సభ తిరిగి మ.12.21 ని.లకు ప్రారంభమెనది.)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ప్యానల్ చైర్మన్ల నియామకం (ANNOUNCEMENT OF PANEL CHAIRMEN):

MR. SPEAKER: I am to announce to the House that, I have nominated the following members to the Panel of Chairmen for the present session:

Sri N. Prasanna Kumar Reddy,

Sri Chinthala Rama Chandra Reddy,

Smt. Viswasarayi Kalavathi

Dr. Dola Sri Bala Veeranjaneya Swamy

MR.SPEAKER: All the papers included in the agenda are deemed to have been laid on the table of the House.

సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు (PAPERS LAID ON THE TABLE):

1. Sri Pinipe Viswarup, Minister for Transport to lay on the Table of House a copy of the Andhra Pradesh State Road Transport Corporation (Absorption of Employees into Government Service) (Amendment) Ordinance, 2023 (A.P.

Ordinance No.4 of 2023), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.

2. Sri Kottu Satyanarayana, Deputy Chief Minister (Endowments) to lay on the Table of the House a copy of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Ordinance, 2023 (A.P. Ordinance No.5 of 2023), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.
3. Sri Gudivada Amarnath, Minster for Industries, Infrastructure, Investment & Commerce, Information Technology to lay on the Table of the House a copy of the Andhra Pradesh Aadhaar (Targeted Delivery of Financial and other Subsidies, Benefits and Services) Ordinance, 2023 (A.P. Ordinance No.6 of 2023), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.
4. Smt. Vidadala Rajini, Minister for Health, Family Welfare & Medial Education to lay on the Table of the House a copy of the Andhra Pradesh Viadya Vidhana Parishad (Repeal) Ordinance, 2023 (A.P. Ordinance No.7 of 2023), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.
5. Sri Dharmana Prasada Rao, Minster for Revenue, Registrations & Stamps to lay on the Table of the House a copy of the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Ordinance, 2023 (A.P. Ordinance No.9 of 2023), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.
6. Sri Buggana Rajendranath, Minister for Finance, Commercial Taxes & Legislative Affairs to lay on the Table of the House a copy of the Andhra Pradesh Goods and Services Tax (Amendment) Ordinance, 2023 (A.P. Ordinance No.10 of 2023), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.
7. Sri Kottu Satyanarayana, Deputy Chief Minister (Endowments), to lay on the Table of the House a copy of the Notification issued in G.O.Ms. No.684, Revenue (Endowments. I) Department, dated: 21.10.2022, as required under section 153 (2) of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987.
8. Sri Chelluboyina Srinivasa Venugopala Krishna, Minister for Backward Classes Welfare, Information & Public Relations, Cinematography to lay on the Table of the House a copy of the 48th Annual Report of the Andhra Pradesh State Film, Television and Theatre Development Corporation Limited for the year 2022-23 as required under section 394(2) of the Companies Act, 2013.
9. Dr.Peddireddi Ramachandra Reddy, Minister for Energy, Forest, Environment, Science & Technology, Mines & Geology to lay on the Table of the House, a copy in each of the following Annual Reports, as required under section 395 of the Companies Act, 2013.
    a) Andhra Pradesh Rural Agriculture Power Limited (Erstwhile Andhra Pradesh Green Energy Corporation Limited) for the years 2020-21 and 2021-22.
    b) New & Renewable Energy Development Corporation of Andhra Pradesh Limited (NREDCAP) for the year 2020-21.
10. Dr.Audimulapu Suresh, Minister for Municipal Administration & Urban Development to lay on the Table of the House copies of 26th, 27th and 28th Annual Reports of the Andhra Pradesh Urban Finance and Infrastructure

Development Corporation Limited (APUFIDC) for the years 2018-19, 2019-20 & 2020-21, as required under section 395 of the companies Act 2013.

Now Zero Hour. There should be only one issue in the zero hour mentions, Members may note it. జీరో అవర్‌లో ముఖ్యమైన ఒక అంశం మాత్రమే మెన్షన్ చేయాలని నా రిక్వెస్ట్.

శూన్యగంట (ZERO HOUR):

శ్రీ పెట్ల ఉమాశంకర్ గణేశ్ (SRI PETLA UMASANKAR GANESH)(నర్సీపట్నం)ః అధ్యక్షా, ధన్యవాదాలు. మా నర్సీపట్నం నియోజకవర్గంలో కొన్ని గ్రామాల్లో ఫ్లోరైడ్ కారణంగా ప్రజలు చాలా ఇబ్బందిపడుతున్నారు. గోలుగొండ మండలంలోని జి.కొత్తూరుతో సహా మొత్తం 11 గ్రామాలను ఫ్లోరైడ్ ప్రభావిత గ్రామాలుగా ఇప్పటికే గుర్తించారు. ఆ గ్రామాలకు తాగునీరు సరఫరా చేసేందుకు అక్కడున్న వరాహ నదిలో infiltration well ఏర్పాటుచేసి ఆ గ్రామాలకు మంచినీటి సౌకర్యం ఏర్పాటుచేయాలని కోరుతున్నాను. ప్రభుత్వానికి ప్రతిపాదన కూడా పంపించాం. నర్సీపట్నం మండలంలోని దుగ్గాడ, అమలాపురంతోబాటు మరికొన్ని గ్రామాల్లో ఫ్లోరైడ్ సమస్యతోబాటు వేసవి కాలంలో నీరు అడుగంటడం వలన బోర్లు ఎండిపోయి తాగునీరు లేక ప్రజలు చాలా ఇబ్బందిపడుతున్నారు. అందుకు సంబంధించి కూడా ప్రతిపాదనలు పంపించాము. మాకారవారపాలెం మండలంలోని జి.కోడూరుతోబాటు ఇంకా కొన్ని గ్రామాల్లో ఫ్లోరైడ్ సమస్య ఉంది. నాతవరం మండలంలోని మాధవనగరంతోపాటు మరికొన్ని గ్రామాల్లో వేసవి కాలంలో నీరు అడుగంటిపోయి తాగునీరు లేక ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. కాబట్టి మా నర్సీపట్నం నియోజకవర్గంలో infiltration wells ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీటికి ఇబ్బందిలేకుండా చేయవలసిందిగా తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కాకాణి గోవర్ధన్‌రెడ్డి (SRI KAKANI GOVARDHANRDEDDY)ః గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖద్వారా తగు సమాధానం పంపిస్తాము.

శ్రీ మానుగుంట మహీధర్‌రెడ్డి (SRI MANUGUNTA MAHEEDHARREDDY) (కందుకూరు)ః అధ్యక్షా, ధన్యవాదాలు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్‌రెడ్డి గారు భూముల రీసర్వేకు సంబంధించి ఒక చరిత్రాత్మకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. బ్రిటీష్ కాలంలో 1900లో జరిగిన సర్వే తరవాత మరలా ఇప్పుడే రీసర్వే జరుగుతోంది. అంటే సుమారు 120 సంవత్సరాలకు పైబడి అప్పటి బ్రిటీష్ వాళ్ల RSRలో దాఖలానే మనం ఇప్పటివరకూ పాటిస్తున్నాం. కొన్ని కొన్ని ప్రాంతాల్లో కొన్ని కొన్ని పేర్లు క్లాసిఫికేషన్‌లో ఉన్నాయి. RSR గానీ FLR గానీ ఈ రెండింటిలో క్లాసిఫికేషన్‌కి సంబంధించి నిర్దిష్టమైన సూచనలు కింది స్థాయి అధికారులకు ఇంతవరకూ రాలేదు. ఉదాహరణకు గర్భకండ్రిక అనే దానిని ఏరకంగా ట్రీట్ చేయాలో ఎక్కడా ఉదహరించలేదు. ఏ

భూములైతే సీలింగ్ సర్‌ప్లస్ కింద పేదవారికి ఇచ్చామో, ఆ సీలింగ్ సర్‌ప్లస్‌కు ఒక కండిషన్ పెట్టి ఆ భూములను ఇచ్చారు. అక్కడుండే ల్యాండ్‌సెస్‌కి 80 రెట్లు 20 సంవత్సరాల్లో వాయిదాల్లో చెల్లిస్తేనే ఆ పట్టామీద హక్కు ఉంటుందని దాంట్లో పొందుపరచారు. ఇప్పుడు రీసర్వేలో ఇచ్చిన సూచనల్లో మనం దానిని రద్దు చేస్తున్నట్లు గానీ, అది అవసరం లేదన్నట్లు గానీ ఉదహరించలేదు. దీనివలన కొంత అయోమయం, గందరగోళ పరిస్థితి ఉంది.

అధ్యక్షా, ఈ రీసర్వే కార్యక్రమంలో రెవెన్యూ అధికారులందరూ ఫాలో అవుతున్నదేమంటే ఎవరి పేరుమీదైతే భూమి ఉన్నదో వారినే మనం కొనసాగించుకుంటూ వెళదాం, వాళ్ల పేర్లనే మనం శాశ్వత హక్కుదారులుగా చేద్దామని ఒక సూచన రెవెన్యూ అధికారులు వెలిబుచ్చుతున్నారు. అయితే మా ప్రాంతంలో భూముల పంపిణీలో పెద్ద పీఠం కూడా ఎస్టీలు ముఖ్యంగా యానాదులకి గతంలో ఇచ్చి ఉన్నారు. ఇప్పుడు యానాదులు వారి భృతిరీత్యా వలసపోయిన కారణంగా కొన్ని కుటుంబాలు ఎక్కడున్నాయో తెలియని కారణంగా ఆ భూములను వేరేవాళ్లు ఆక్రమించుకుని, తరవాత రెవెన్యూ అధికారులు ఆ ఆక్రమణదార్ల కొమ్ముకాస్తూ వాళ్లకు పట్టాలు, 10(1) అడంగల్‌లో వాళ్ల పేర్లు నమోదు చేసిన సంఘటనలు ఉన్నాయి. దీనిమీద ఒక స్పష్టమైన సూచనను దిగువస్థాయి అధికారులకు పంపించవలసిన ఆవశ్యకత ఉంది. అలాగే grazing ground poramboke అనేది ప్రభుత్వానికి సంబంధించినది కాదు. కొంత మంది రైతులు కలిసి వాళ్ల పశువుల కోసం ఏర్పాటు చేసుకున్నది. కాబట్టి ఈ భూములను ఏరకమైన అన్యాక్రాంతం చేయకూడదని గౌరవ కోర్టు ఉత్తర్వులు కూడా ఇచ్చింది. ప్రభుత్వం కూడా ఒక చిన్న అమెండ్‌మెంటు ఇస్తూ అత్యవసర పరిస్థితుల్లో వాటిని ఉదహరిస్తూ ఆ భూములను వినియోగించుకోవడానికి మనకు హక్కుందని చెప్పింది. అయితే గతంలో కొంత మంది రెవెన్యూ అధికారుల తప్పిదాల వలన grazing ground porambokeలోనే unauthorizedగా వాళ్లకు పట్టాలు కూడా ఇవ్వకుండా రెవెన్యూ రికార్డుల్లో వాళ్ల పేర్లు ఎక్కించారు. ఇప్పుడు ఆ భూములకు సంబంధించి స్పష్టమైన ఆదేశాలను రెవెన్యూ అధికారులకు ఇవ్వవలసిన అవసరముంది.

అధ్యక్షా, ప్రభుత్వం ఏవైతే భూములను నిషేధ జాబితాలో పెట్టిందో వాగులు, వంకలు, చెరువులు, కుంటలు వంటివన్నీ కొంత భాగాన్ని రెవెన్యూకి సంబంధించిన కొంత మంది వ్యక్తులు చేయకూడని వాటిని సబ్‌డివిజన్ చేసి వాటికి కూడా రికార్డుల్లో వాళ్ల పేర్లను నమోదు చేశారు. వీటిమీద ఏ రకమైన ఆదేశాలను, స్పష్టతను దిగువ స్థాయి సిబ్బందికి ఇచ్చారన్న విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. నేను మీద్వారా ప్రభుత్వానికి, సంబంధిత మంత్రికి తెలియపరుస్తున్నది. భూమి రీసర్వే కార్యక్రమం, జగనన్న భూరక్ష శాశ్వత భూహక్కు కార్యక్రమం విజయవంతం కావాలంటే మనకు దిగువ స్థాయిలో సిబ్బంది కొరత ఉంది. సిబ్బందిని భర్తీ చేయకుండా, సర్వేయర్లను తగినంత మందిని తీసుకోకుండా ఈ కార్యక్రమాన్ని హడావిడిగా, టైమ్‌బౌండ్‌గా నిర్దేశిస్తే కచ్చితంగా దీంట్లో పొరపాట్లు జరిగే అవకాశాలు హెచ్చుగా కనిపిస్తున్నాయని మీద్వారా నేను గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, గత సభలో కూడా నేను రైజ్ చేశాను. ఉదాహరణకు వెంకటాద్రిపాలెం సర్వే నం.116లో 999 ఎకరాలుంది. అక్కడ ఒక గ్రామమే ఏర్పడింది. అక్కడ సుమారు 300 నుంచి 400 మంది రైతులు ఆ భూములను దాదాపుగా వంద సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్నారు. ఇప్పుడు ఆ రైతులకు శాశ్వత హక్కు కల్పించే దిశగా రెవెన్యూ మంత్రిగారు కూడా దానికి సూత్రప్రాయంగా ఒక సొల్యూషన్ చూస్తామని చెప్పారు. రీసర్వే సందర్భంగా ఆ భూములు కూడా ఆ రైతాంగానికి వచ్చేలా తగు సూచనలు ఇవ్వాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు(SRI DHARMANA PRASADARAO): నోట్ చేసుకున్నాను సార్.

మ.12.30

శ్రీ అన్నంరెడ్డి అదీప్‌రాజ్(SRI ANNAMREDDY ADEEPRAJ)(పెందుర్తి): ధన్యవాదాలు అధ్యక్షా. మా ప్రాంతంలో చాలా దశాబ్దాల నుండి పంచ గ్రామాల భూసమస్య ఉన్నది. గతంలో ఏ నాయకుడూ తీసుకోని నిర్ణయం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి తీసుకున్నారు. 2019 నాటికి అప్పుడున్న భూ విలువ ఆధారంగా ఒక జీవో ఇచ్చారు. సుమారు ₹3,000 కోట్ల విలువైన దేవస్థానం భూముల విషయంలో కేవలం ₹800కోట్ల విలువైన భూములకు అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం జీవోని ఇచ్చి ఆల్టర్నేటివ్ ల్యాండ్ తీసుకుని ఆ సమస్యని పరిష్కరించాలని చూసినా కోర్టు అనుమతించలేదు. జగన్మోహన్‌రెడ్డి గారు జీవీఎంసీ పరిధిలో, నగరం నడిబొడ్డులో ఉన్న గాజువాకలో సుమారు ₹1900కోట్ల విలువ చేసే 250 ఎకరాల అదనపు భూములను కూడా దేవస్థానానికి ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుని, ఆ మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వారికి హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ విషయం కోర్టులో అడ్మిట్ అవగానే అతి త్వరలోనే ఒక కొలిక్కి వస్తుందనే ఆశాభావం మాకు ఉన్నది. అయితే, అక్కడ 25,30 సంవత్సరాల క్రితం కట్టుకున్న ఇళ్లు కాబట్టి సీలింగ్స్, గోడలు కొంతవరకు డామేజ్ అయ్యాయి. వాటికి మరమ్మత్తులు చేసుకునేందుకు అనుమతించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కొట్టు సత్యనారాయణ (SRI KOTTU SATYANARAYANA): నోట్ చేసుకున్నాము సార్.

శ్రీ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి (SRI RAMIREDDY PRATAPKUMARREDDY) (కావలి): అధ్యక్షా, కావలి నియోజకవర్గంలో దాదాపు 47కి.మీ. తీరప్రాంతముంది. అక్కడ అనేక మత్స్యకార గ్రామాలున్నాయి. అక్కడ ప్రధాన రహదారి తుమ్మలపెంట రోడ్డు. ముఖ్యమంత్రిగారు కొత్తగా మంజూరు చేసిన ఫిషింగ్ హార్బర్‌కు, రామాయపట్నం పోర్టుకు కూడా ఆ రోడ్డు ప్రధానమైనది. ప్రస్తుతం అది చాలా దారుణమైన పరిస్థితిలో ఉన్నది. గుంతలతో ఉన్నందున చాలామంది ప్రాణాలు కోల్పోయారు. అటువంటి ప్రధానమైన రోడ్డు కోసం నాలుగు సంవత్సరాల క్రితం టెండర్లు పిలిచినా ఆ కాంట్రాక్టరు

పనులు ప్రారంభించలేదు. ఈమధ్య ముఖ్యమంత్రిగారు కావలికి వచ్చినప్పుడు బహిరంగ సభలో ఆ రోడ్డు విస్తరణను పూర్తిచేస్తామని చెప్పారు. వీలైనంత త్వరగా పూర్తి చేస్తే చాలామందికి ఉపయోగంగా ఉంటుంది. కావలి పట్టణంలో ముఖ్యమంత్రిగారు ₹55కోట్లతో రోడ్డు విస్తరణ కార్యక్రమం చేపట్టారు. దానికి కూడా మెటల్ అందుబాటులో లేనందున ఆ కాంట్రాక్టరు వర్కుని ఆపివేశారు. పట్టణ ప్రజలంతా ఇబ్బందిపడుతున్నారు. దాదాపు 1.5 లక్షల పట్టణ ప్రజలు ఆ రోడ్డు మార్గం ద్వారా ప్రతి రోజూ వెళుతుంటారు. కాబట్టి, దానికి కూడా నిధులు కేటాయించి పూర్తిచేస్తే బాగుంటుందని కోరుతున్నారు.

అధ్యక్షా, కావలి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద ఎనిమిది చెరువులు ఉన్నాయి. వాటి ద్వారా 20,000 ఎకరాలకు నీరు అందుతుంది. అది కూడా అర్థికశాఖ వద్ద పెండింగ్‌లో ఉన్నది. ఆర్థికశాఖ అనుమతిస్తే వెంటనే టెండర్లు పిలవడానికి ఆస్కారముంటుంది. RoBలు కూడా మంజూరై టెండర్లు పిలిచారు. కాంట్రాక్టరు పని చెయ్యకుండా పెండింగ్‌లో పెట్టారు. దానిని కూడా త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను ప్రారంభించి 90 శాతం పని చేసినా 10 శాతం పని కాంట్రాక్టరు చెయ్యలేదు. అది కూడా పూర్తయితే మా తీర ప్రాంత ప్రజలు సంతోషిస్తారు. 15,000మంది మత్స్యకార కుటుంబాలకు ఉపయోగకరంగా ఉంటుంది. కావలి అభివృద్ధికి అది ఎంతో దోహదపడుతుంది. దానిని వీలైనంత త్వరగా పూర్తిచేసి ఎన్నికలలోగా ముఖ్యమంత్రిగారితో ప్రారంభం చేయిస్తే బాగుంటుంది. వీటిని త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి విన్నవిస్తున్నాను.

శ్రీ కాకాణి గోవర్ధన్‌రెడ్డి(SRI KAKANI GOVARDHANREDDY): అధ్యక్షా, నోట్ చేసుకున్నాము. పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): అధ్యక్షా, జీరో అవర్ ఒత్తిడిలో కూడా మాట్లాడేందుకు నాకు అవకాశమిచ్చారు. ధన్యవాదాలు. ఇంతకుముందు ప్రతిపక్ష సభ్యులు ఆందోళన చేస్తున్న సందర్భంలో సెల్‌ఫోన్ కెమెరాతో వీడియో తీశారు. అసలు సభలోకి సెల్‌ఫోన్లు తీసుకురావచ్చా? తీసుకువస్తే ఈ తరహా వీడియోలు తీయవచ్చా? దానిపై తమరు ఒక రూలింగ్ ఇవ్వవలసిన అవసరముంది. ఒకవేళ వీడియో తీస్తే దానికి పనిష్‌మెంట్ గురించి కూడా తమరు చెప్పాలని కోరుతున్నాను. ఎందుకంటే, ఈ విధంగా వీడియోలు తీసి బయటకు తీసుకెళ్లి, సభ్యులు వారికి నచ్చినట్లు చిత్రీకరించడం సభా సంప్రదాయం కాదని నా అభిప్రాయం. దీనిపై తమరు నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మనకు Rules of Procedure and Conduct of Businessలో చాలా స్పష్టంగా ఉన్నది. “Shall not bring Cellular Phones, Pagers or Play Cassette or Tape Recorder either in the House or in the Galleries. If they are brought, they will be seized.” ప్రస్తుతం ఆ సభ్యుడిని మనం సస్పెండ్ చేశాము. దీనిని కూడా

కమిటీకి రిఫర్ చేస్తాము. ఇకపై ఇటువంటి పరిస్థితి రాకుండా సెల్‌ఫోన్ల విషయంలో ఎంట్రన్స్‌లోనే బాధ్యత గల వ్యక్తిని ఉంచి, వాటిని డిపాజిట్ చేసే విధానాన్ని అమలుచేద్దామనుకుంటున్నాము.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): దీనిపై ఒక బులెటిన్ కూడా ఇవ్వండి సార్. రోజూ మాకు పంపించే సమాచారంలో ఇది కూడా ఉంటే సభ్యులందరూ తెలుసుకుని ఆ ప్రకారం ఫాలో అయ్యేందుకు అవకాశముంటుంది.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): తప్పకుండా.

డా.జరదొడ్డి సుధాకర్ (DR.JARADODDI SUDHAKAR) (కోడుమూరు): అధ్యక్షా, జీరో అవర్‌లో మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. కర్నూలు మండలంలో జి.సింగవరం గ్రామంలో దాదాపు 175 ఎకరాల ఇరిగేషన్ ల్యాండ్‌లో గత వంద సంవత్సరాల నుండి ఎస్సీలు పొజెషన్‌లో ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆ 175ఎకరాలకు లిఫ్ట్ ఇరిగేషన్‌ను ఏర్పాటుచేశారు. కానీ, ఇంతవరకూ వారికి ఎలాంటి పట్టాలు ఇవ్వలేదు. ఒకప్పుడు కోడుమూరు నడిబొడ్డున ఇరిగేషన్ కాలువ ఉండేది. ఇప్పుడు నీరు లేనందున అక్కడ 150 నిరుపేద కుటుంబాలు ఆ కెనాల్ మీదనే 1.5 సెంటు స్థలంలో ఇళ్లు కట్టుకుని 40 సంవత్సరాలుగా అక్కడే నివసిస్తున్నారు. ఆధార్ కార్డు కూడా ఆ ఇంటి అడ్రస్‌తోనే ఉన్నది. ఓటర్ కార్డు, రేషన్ కార్డు, కరెంటు బిల్లు ఉన్నప్పటికీ ఇప్పటివరకూ వారికి పొజెషన్ పట్టాలు ఇవ్వలేని పరిస్థితి ఉన్నది.

మ.12.40

అధ్యక్షా, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు కర్నూల్ అర్బన్ ప్రాంతంలోని ప్రజలకు రుద్రవరం గ్రామంలో దాదాపు 28 వేల ఇంటి నివేశన పట్టాలిచ్చారు. కానీ ప్రభుత్వం ఇంతవరకు ల్యాండ్ అక్విజిషన్ చేసినా ఐదుగురు రైతులకు మాత్రం పరిహారం సొమ్ము ఇవ్వలేదు. అదే విధంగా సుంకేసుల, బి.తాండ్రపాడు, దిన్నెదేవరపాడు గ్రామాల్లో అందుబాటులో భూమి ఉన్నప్పటికీ కూడా ల్యాండ్ అక్విజిషన్ చేసి పేద ప్రజలకు పట్టాలిచ్చారు. తుది సర్వే చేసి పట్టాలివ్వాల్సిన ప్రక్రియ మాత్రం పెండింగ్‌లో ఉంది. కానీ ఇళ్ల స్థలాలను కేటాయించలేదు, పట్టాలిచ్చే కార్యక్రమాన్ని నిర్వహించలేదు. ఈ తాండ్రపాడు గ్రామంలో కూడా అదే పరిస్థితి కొనసాగుతోంది. అదే విధంగా జి.సింగవరం, నిడ్జూరు, మామిదేలాపాడు గ్రామాల్లో అందుబాటులో ప్రభుత్వ భూమి ఉంది. కానీ ఇంతవరకు పొజెషన్ ఇవ్వలేదు.

అధ్యక్షా, కోడుమూరు నియోజకవర్గ పరిధిలో రహదారి మరమ్మత్తు పనులు దాదాపు పూర్తి అయ్యాయి. కానీ ఆరు రహదారులకు మరమ్మత్తు పనులు పెండింగ్‌లో ఉన్నాయి. అందులో సుంకేసుల నుండి తిమ్మందొడ్డి రహదారి, గూడూరు నుండి కోడుమూరు రహదారి, పూడూరు రోడ్డు, సి.బెళగల్

నుండి కంపాడు రోడ్డు, సి.బెళగల్ నుండి చింతమానుపల్లె, సి.బెళగల్ నుండి సంగాల గ్రామాలను కలిపే ఆరు రహదారి పనులు పెండింగ్‌లో ఉన్నాయి.

అధ్యక్షా, అర్హత ఉన్నప్పటికీ నియోజకవర్గంలో కొంత మందికి ఇంతవరకూ కుల ధ్రువీకరణ పత్రాలు అందడంలేదు. ఉదాహరణకు బుడగజంగాలు, పూసల కులస్తులతోపాటు డక్కలి వంటి వలస ప్రజలకు కోడుమూరు నియోజకవర్గ పరిధిలో కుల ధ్రువీకరణ పత్రాలు అందడం లేదు. కనీసం ఓ.సి. సర్టిఫికేట్ ఇవ్వమని కోరినప్పటికీ కూడా అధికారులు ఇవ్వడంలేదు. అర్హతను బట్టి కుల ధ్రువీకరణ పత్రాలిస్తే పిల్లల చదువులకు ఉపయోగపడతాయి. వాళ్లంతా నిరుపేదలు. అర్హులైన వారందరికీ ప్రభుత్వం సత్వరమే కుల ధ్రువీకరణ పత్రాలిచ్చే కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, పాదయాత్ర సందర్భంగా కోడుమూరు నియోజకవర్గానికి వచ్చినప్పుడు జగన్మోహన్ రెడ్డిగారు ప్రజలకిచ్చిన ప్రతి హామీని అధికారం చేపట్టిన తరవాత నెరవేర్చారు. కోడుమూరు పట్టణ పరిధిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు కావల్సి ఉంది. అదే విధంగా కోడుమూరు పట్టణ పరిధిలో తాగునీటి సమస్య కూడా ఉంది. ఆ రెండు సమస్యలను మీద్వారా గౌరవ ముఖ్యమంత్రివర్యులకు తెలియజేస్తూ, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అవకాశమిచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ (SRI PONNADA VENKATA SATISHKUMAR) (ముమ్మిడివరం): అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్‌గా నియమించిన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారికి ముందుగా మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, కోనసీమ ప్రాంతానికి సంబంధించి కొబ్బరి వలుపు కార్మికుల సమస్యలను ప్రస్తావించదలిచాను. కోనసీమ ప్రాంతమంటే అందరికీ తెలిసిందే. కొబ్బరి పంట ప్రధాన పంట. రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా దింపు కార్మికులు, వలుపు కార్మికులు కావల్సినంత ఆదాయం లేకపోవడంవల్ల పనులు చేయడానికి ఎవ్వరూ మొగ్గుచూపే పరిస్థితి లేదు. కోనసీమ ప్రాంతానికి శ్రీకాకుళం జిల్లా నుంచి కూలీలను తీసుకురావలసిన పరిస్థితి ఉంది. కోనసీమ ప్రాంతంలో ఉన్న కార్మికులను ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. చేతివృత్తుల వాళ్లందరికీ కూడా ప్రభుత్వం నుండి సహకారం అందుతోంది. కానీ ఎవరైతే కొబ్బరి సాగు మీద ఆధారపడి జీవిస్తున్నారో వాళ్లకు ప్రభుత్వం నుండి అందాల్సినంత సహకారం అందడంలేదనేది వాస్తవం. ముఖ్యంగా కొబ్బరి మీద ఆధారపడి ఉన్న కార్మికుల్లో ప్రధానంగా చెప్పుకోవలసింది దింపు కార్మికుల గురించే. కొబ్బరి చెట్టు ఎక్కి కొబ్బరికాయలు దించే క్రమంలో దురదృష్టవశాత్తు ప్రమాదానికి గురై మరణించినా, మంచానికే పరిమితమైనా కుటుంబానికి ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితి ఉంటుంది. అటువంటి కుటుంబాలను ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ప్రమాదానికి గురైన కార్మికులకు ₹10లక్షల చొప్పున

ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని మీద్వారా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. అలాగే కొబ్బరి లోడింగ్ కార్మికులు, వలుపు కార్మికులు ప్రమాదాలకు గురై మరణిస్తున్నారు. అటువంటి కార్మికులకు ప్రభుత్వం తరఫున ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రభుత్వం ద్వారా ప్రకటించినట్లైతే వాళ్లకు కూడా కొంత సహకారం అందించినట్టు అవుతుంది కాబట్టి ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలని కోరుతున్నాను. కొబ్బరి వలుపు, దింపు కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం సహకారం అందించాల్సి ఉంది. అలాగే చేతివృత్తులవాళ్లకు, మత్స్యకారులకు, కల్లుగీత కార్మికుల విషయంలో ప్రభుత్వం 50సంవత్సరాలకు పైబడిన వాళ్లందరికీ పెన్షన్ అందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఆ విధానాన్ని కొబ్బరి కార్మికులకు కూడా వర్తింపజేసినట్లైతే ప్రభుత్వం మేలు చేసినట్లు అవుతుంది. కొబ్బరి పరిశ్రమలో పనిచేసే వాళ్లను ఆదుకోవలసిన బాధ్యత కచ్చితంగా ప్రభుత్వం పైన ఉంది. ఎక్కువగా ఉభయ గోదావరి జిల్లాల్లో కొబ్బరి పైన ఆధారపడి జీవిస్తున్న కార్మికులు ఉన్నారు. కొబ్బరి మీద ఆధారపడ్డ కార్మికులందరికీ ప్రభుత్వం సహకారం అందించాలి. అందులో భాగంగా కొబ్బరి బోర్డును ఏర్పాటుచేయవలసి ఉంది. కొబ్బరి పరిశ్రమలో పనిచేస్తూ ప్రమాదానికి గురై మరణించినా, ప్రమాదం వల్ల మంచానికే పరిమితమైనా అటువంటి వాళ్లకు ₹10లక్షలు ఎక్స్‌గ్రేషియా క్రింద పరిహారం అందించాలి. 50సంవత్సరాల వయస్సు నిండి కొబ్బరి పరిశ్రమపైన ఆధారపడిన ప్రతి కార్మికుడికి కూడా పెన్షన్ అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు (SRI SAMBANGI VENKATA CHINA APPALANAIDU): అధ్యక్షా, ఇటీవలి కాలంలో వైద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖలో అనేక మార్పులు ప్రభుత్వం తీసుకువచ్చింది. ఎక్కడా డాక్టర్లు, సిబ్బంది కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ముఖ్యమంత్రి గారు ప్రత్యేక దృష్టిసారించి ప్రభుత్వాసుపత్రుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేశారు. ఆసుపత్రిల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. వైద్య, ఆరోగ్య శాఖలో సమూలంగా మార్పులు తీసుకువచ్చిన కారణంగా అందరూ సంతోషిస్తున్నారు. అయితే ఉమ్మడి రాష్ట్రంలోనే oldest Municipality అయిన బొబ్బిలి మునిసిపాలిటీలో గత ప్రభుత్వ హయాంలో ఆసుపత్రిని 50పడకల స్థాయికి పెంచుతామని చెప్పినప్పటికీ కూడా ఆ పని జరగలేదు. ఆ విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువచ్చాక బొబ్బిలి ప్రభుత్వాసుపత్రిని 50పడకల స్థాయికి పెంచారు. కానీ కనీసం 30పడకల ఆసుపత్రికి ఉండాల్సిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా బొబ్బిలి ఆసుపత్రిలో లేదు. అవసరం మేరకు డాక్టర్ల నియామకం జరగాల్సి ఉంది. ఇదివరకే నియామకం కాబడిన డాక్టర్లు కనీసం కూర్చోడానికి కూడా అవసరమైన వసతి అక్కడ లేదు. ఇటీవలే పర్యటించిన ముఖ్యమంత్రిగారి దృష్టికి, హెల్త్ సెక్రటరీ గారి దృష్టికి సదరు అంశాన్ని తీసుకువెళ్లాం. మీద్వారా మరొకసారి గౌరవ హెల్త్ మినిస్టర్, హెల్త్ సెక్రటరీ, ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. సత్వరమే బొబ్బిలి ప్రభుత్వాసుపత్రిలో కనీసం డాక్టర్లు కూర్చోవడానికైనా

నూతనంగా ఫ్లోర్ నిర్మాణం జరగాల్సి ఉంది. అందు నిమిత్తం తక్షణమే చర్యలు చేపట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి విడదల రజిని (SMT.VIDADALA RAJINI): గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాలను నోట్ చేసుకున్నాం. కచ్చితంగా వాటి మీద చర్యలు తీసుకుంటాం.

శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు (SRI SAMBANGI VENKATA CHINA APPALANAIDU): మినిస్టర్ గారూ, నేను ప్రస్తావించిన అంశాలు చాలా కాలం నుంచి పెండింగ్ ఉన్నాయి. తక్షణమే ప్రత్యేక దృష్టి సారించమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మినిస్టర్ గారూ, గౌరవ శాసనసభ్యులను పిలిపించుకుని, what are the problems in that Hospital అనే విషయమై దృష్టి సారించి తక్షణమే చర్యలు తీసుకోండి. ప్రధానంగా హెల్త్‌కు సంబంధించి ఇష్యూకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

శ్రీమతి విడదల రజిని (SMT.VIDADALA RAJINI): అలాగే సార్.

శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు (SRI SAMBANGI VENKATA CHINA APPALANAIDU): అధ్యక్షా, నేషనల్ జల్ జీవన్ మిషన్‌లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామానికి ఇంటింటికి కుళాయి మంజూరైన విషయం మనందరికీ తెలుసు. కానీ టెండర్ ప్రక్రియ పూర్తి అయినప్పటికీ కూడా మండల కేంద్రాల్లో, పెద్ద పెద్ద గ్రామాల్లో టెండర్‌లో పనులు పొందిన కాంట్రాక్టర్లు పనులు సకాలంలో చేయని కారణంగా పనులు నిలిచిపోయాయి. సత్వరమే ఎవరైతే టెండర్లు దక్కించుకున్నారో, వాళ్లతో సత్వరమే పనులు చేయించే కార్యక్రమాన్ని చేపట్టాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, గత ప్రభుత్వ హయాంలో మా ప్రాంతానికి చంద్రబాబు నాయుడు గారు రెండు ఎత్తిపోతల పథకాలకు శంకుస్థాపన చేశారు. ఐదేళ్ల క్రితం వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి ఎత్తిపోతల పథకాలు అవి. శంకుస్థాపన అయినప్పటికీ వారి హయాంలో పనులు జరగలేదు. జగన్మోహన్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తరవాత సదరు అంశాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చిన కారణంగా రాముడువలస, లోచర్ల ఎత్తిపోతల పథకాలకు నిధులు మంజూరైనా పూర్తి స్థాయిలో పరిపాలనా అనుమతి రాలేదు. ఇటీవలి కాలంలో వర్షాభావ పరిస్థితులు వచ్చిన కారణంగా ఆ ప్రాంత రైతులు ఆందోళనలో ఉన్నారు. సత్వరమే ఎత్తిపోతల పథకాలు పూర్తి అయితే మిగతా ప్రాంత రైతుల మాదిరిగానే సేద్యం చేసుకునే పరిస్థితులు వస్తాయని మా ప్రాంత రైతులు ఆశిస్తున్నారు. కాబట్టి ముఖ్యమంత్రిగారు ప్రత్యేక దృష్టి సారించి ఎత్తిపోతల పథకాలకు సత్వరమే నిధులు మంజూరుచేసి పనులు మొదలయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ కాకాణి గోవర్ధన్‌రెడ్డి(SRI KAKANI GOVARDHANREDDY): గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాలను నోట్ చేసుకున్నాం. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మ.12.50

శ్రీ తలారి వెంకట్రావు(SRI TALARI VENKATRAO) (గోపాలపురం): అధ్యక్షా, ధన్యవాదాలు. గోపాలపురం నియోజకవర్గంలో మెట్ట ప్రాంతం ఎక్కువగా ఉంది. ఆ మెట్ట ప్రాంతంలోని రైతులంతా ప్రధానంగా పొగాకు, పామాయిల్, మొక్కజొన్న, వరి పంటలను పండిస్తున్నారు. ఆ ప్రాంతంలో పొగాకు బ్యారన్ల అగ్ని ప్రమాదాలను నివారించడం కోసం గత సమావేశాల్లో ఒక అగ్నిమాపక కేంద్రాన్ని మంజూరు చేయాలని నేను కోరగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక అగ్ని మాపక కేంద్రాన్ని మంజూరు చేసినందుకు మీద్వారా వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు గతంలో ప్రధాన కాలువ నుంచి తాడిపూడి లిఫ్ట్-2, లిఫ్ట్-3, లిఫ్ట్-5ను మా నియోజకవర్గంలో ఇవ్వడం జరిగింది. వాటిలో లిఫ్ట్-2, లిఫ్ట్-3 చక్కగా పనిచేస్తున్నాయి. సుమారు 12వేల ఎకరాలకు నీరందించడం కోసం లిఫ్ట్-5 ఏర్పాటుచేశారు. దేవరపల్లి, గోపాలపురం, కొయ్యలగూడెం మండలాల రైతులకు సాగునీటిని అందించడం కోసం దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు ఆనాడు 200 ఎకరాల భూమిని సేకరించి సంబంధిత రైతులకు ₹54కోట్లు నష్టపరిహారం కూడా చెల్లించారు. కానీ, కొన్నిచోట్ల పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఆ పెండింగ్ పనులను కూడా పూర్తిచేసి రైతులకు నీరందించడం కోసం వెంటనే నిధులను మంజూరుచేయాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, కొవ్వాడ కాలువ ద్వారా దేవరపల్లి, గోపాలపురం మండలాలకు నీటిని సరఫరా చేస్తున్నాము. ఆ కాలువలో పూడిక తీయక పొలాల్లో నీరు చేరి ఆ రైతులు పంట నష్టపోతున్నారు. దానివల్ల ప్రతి ఆరు నెలలకు రూ.3కోట్ల నుంచి రూ.5కోట్ల వరకూ నష్టపరిహారాన్ని రైతులకు చెల్లిస్తున్నాము. ఆ కాలువ పూడిక పనులను చేపట్టాలని గత బడ్జెట్ సమావేశాల్లో నేను కోరాను. దయచేసి కొవ్వాడ కాలువ పూడిక పనులను వెంటనే చేపట్టాలని మీద్వారా మరోసారి గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

అధ్యక్షా, ద్వారకా తిరుమల శ్రీ చిన వెంకటేశ్వరస్వామి దేవాలయానికి నడక మార్గంలో వెళ్లే భక్తుల సౌకర్యం కోసం రహదారిని నిర్మించాలని గత సమావేశాల్లో కూడా నేను కోరాను. ఆ రహదారి పనులను కూడా చేపట్టాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, గోపాలపురం–దొండపూడికి 9 కిలోమీటర్ల రహదారి ఉంది. ఆ రహదారి పోలవరం వెళ్లడానికి దగ్గర అవుతుంది. ఆ రహదారిని కూడా నిర్మించాలని తమరిద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కాకాణి గోవర్ధన్‌రెడ్డి (SRI KAKANI GOVARDHANREDDY): అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన అన్ని విషయాలను నోట్ చేసుకున్నాను. వాటన్నింటినీ పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ మల్లాది విష్ణు (SRI MALLADI VISHNU) (విజయవాడ సెంట్రల్): అధ్యక్షా, ఇటీవల బెంగళూరుకు చెందిన ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రజక సోదరులను కించపరిచే విధంగా మాట్లాడడం జరిగింది. ఎవరూ వేరే వారిని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయరాదని ప్రభుత్వం జీవో నం.504 విడుదల చేసింది. ఈ విషయంలో రజక సోదరులంతా పోలీసు కమిషనరుని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని మనం సీరియస్‌గా తీసుకోవాలి. ఎందుకంటే, వెనుకబడిన తరగతుల్లో ఒక ప్రధాన వర్గమైన రజక సోదరుల గురించి ఒక వ్యక్తి వ్యాఖ్యలు చేయడం, అది అనేక ఛానళ్లలో రిపీటెడ్‌గా ప్రసారం కావడం రజక సోదరులందరినీ అవమానపరిచే విధంగా ఉంది. సంబంధిత వ్యక్తిపై వెంటనే కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని మీద్వారా హోంశాఖ మంత్రి గారిని కోరుతున్నాను.

అధ్యక్షా, ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన కళింగ వైశ్య కులస్తులు విజయవాడలో అనేక సంవత్సరాల నుంచి నివాసముంటున్నారు. వారికి area restriction ఉంది. దానివల్ల వారికి కుల ధ్రువీకరణ పత్రం కావాలంటే ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఉన్న ఆ మూడు జిల్లాల నుంచి మాత్రమే ఇస్తున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి కూడా తీసుకెళ్లాము. ఈ విషయంపై కూడా సంబంధిత మంత్రిగారు స్పందించాలని మీద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, బేడ, బుడగ జంగాల కులానికి చెందిన 250 కుటుంబాలు మా నియోజకవర్గంలో నివాసముంటున్నాయి. వారికి ఎటువంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించడంలేదు. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులు పరిశీలించి వారికి కూడా కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తే ఆ కుటుంబాలకు కూడా అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయడానికి వీలుంటుందని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, ఓబీసీలు కూడా ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ విషయంలో మన రాష్ట్రప్రభుత్వం నుంచి కేంద్రప్రభుత్వానికి ఒక సిఫారసు వెళ్లింది. ఆ ప్రాంతంలో ఉన్న సంబంధిత మంత్రులు కేంద్రప్రభుత్వంతో మాట్లాడి త్వరితగతిన ఓబీసీల సమస్యలను పరిష్కరించాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, సభ్యుడు శాసనసభలో ఒక అంశాన్ని లేవనెత్తినపుడు ఓరల్‌గా జవాబు చెబుతున్నారు. అది మాత్రమే కాక రాతపూర్వకంగా కూడా సంబంధిత సభ్యునికి జవాబు పంపిస్తే బాగుంటుంది. గతంలో ఆవిధంగా జరిగేది. కాబట్టి సంబంధిత మంత్రిగారు రాతపూర్వకంగా కూడా సభ్యుడు లేవనెత్తిన అంశంపై జవాబు ఇవ్వాలని మీద్వారా కోరుతున్నాను.

డా.మేరుగు నాగార్జున (DR.MERUGU NAGARJUNA): అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన అన్ని విషయాలను నోట్ చేసుకున్నాను. ముఖ్యంగా, మొదటి అంశం సామాజికంగా వెనుకబడిన రజక కులాన్ని అవమానపరిచే విధంగా మాట్లాడడం బాధాకరమైన విషయం. వారు చెప్పిన అన్ని విషయాలపై చర్చించి తగిన చర్యలు తీసుకుంటాము. అంతేగాక, వారు లేవనెత్తిన అంశాలపై రాతపూర్వకంగా కూడా వారికి సమాధానం పంపిస్తామని మీద్వారా తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): నాగార్జున గారూ, సమావేశాల సందర్భంగా నిన్ననే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సీనియర్ ఉన్నతాధికారులతో ఒక సమావేశాన్ని నిర్వహించాము. సభ్యులు అడిగిన చాలా ప్రశ్నలకు సమాధానాలు పెండింగ్‌లో ఉన్నాయి. కొన్ని శాఖలను స్పెసిఫిక్‌గా మెన్షన్ చేయడం కూడా జరిగింది. అనివార్య కారణాల వల్ల సభలో సమాధానాలు ఇవ్వడానికి అవకాశం రానపుడు రాతపూర్వకంగా సంబంధిత సభ్యులకు సమాధానాలు పంపినట్లయితే వారు ప్రజలకు చెప్పుకోవడానికి అవకాశముంటుంది. ఈ విషయంలో మంత్రులంతా సంబంధిత శాఖాధికారులకు స్పష్టమైన ఆదేశాలిస్తే సభ్యులకు రాతపూర్వక సమాధానాలు వెళ్లి వారంతా ఆనందిస్తారు.

శ్రీ మద్దాలి గిరిధర్‌రావు (SRI MADDALI GIRIDHARRAO) (గుంటూరు పశ్చిమం): అధ్యక్షా, గుంటూరు మునిసిపల్ కార్పోరేషన్‌లో 2015లో ₹900కోట్లతో కేంద్రప్రభుత్వ, రాష్ట్రప్రభుత్వ నిధులతో భూగర్భ డ్రైనేజి పనులను మంజూరుచేశారు. ఆ పనుల కోసం ₹500కోట్లు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా విడుదల చేశారు. కానీ, నిధులు వచ్చిన మూడు సంవత్సరాల తర్వాత ఆ పనులను 2018లో ప్రారంభించినా 25శాతం పనులను కూడా ఆ ప్రభుత్వం పూర్తిచేయకుండా ₹500కోట్లు ఖర్చుచేసి మిగిలిన పనులను పెండింగ్‌లో ఉంచారు. అక్కడ గుంటలు, పైపులైన్లు అలానే వదిలేసి షాపూర్‌జీ పల్లోంజీ సంస్థకు చెందిన కాంట్రాక్టర్లు పక్కకు తప్పుకున్నారు. అక్కడ వారు నిర్మించిన పైపులైన్లు కూడా పాడైపోయిన పరిస్థితి నెలకొని ఉంది. ఈ విషయాన్ని సంబంధిత మునిసిపల్ శాఖ మంత్రిగారికి కూడా గతంలో మేము తెలియజేశాము. షాపూర్‌జీ పల్లోంజీ సంస్థతో వెంటనే మాట్లాడి సుమారు 2.50లక్షల కుటుంబాలకు సంబంధించిన భూగర్భ డ్రైనేజి పనులను పూర్తిచేయడం కోసం తగిన చర్యలు తీసుకోవాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో నిర్మించిన మొదటి బ్రిడ్జిగా గుంటూరు అరండల్‌పేటలో నిర్మించిన ఫ్లైఓవర్‌ను పేర్కొంటారు. ఈ ఫ్లైఓవర్‌ను నిర్మించి

సుమారు 69 సంవత్సరాలు పూర్తయింది. నేటికీ గుంటూరు ప్రజల రాకపోకలన్నీ ఈ ఫ్లైఓవర్ మీద నుంచే సాగుతున్నాయి. కొత్త బ్రిడ్జి నిర్మాణం కోసం గౌరవ ముఖ్యమంత్రిగారు గతంలో చెప్పారు. 18నెలల క్రితం గుంటూరులో కొత్త బ్రిడ్జి నిర్మాణ పనుల కోసం కేంద్రప్రభుత్వానికి కూడా దస్త్రం వెళ్లింది. ఈ విషయంలో కేంద్రం నుంచి రాష్ట్రానికి ఇంకా అనుమతి రాలేదని చెబుతున్నారు. వీలైనంత త్వరగా కేంద్రం నుంచి అనుమతి పొంది కొత్త బ్రిడ్జి నిర్మాణ పనులను కూడా ప్రారంభించాలి. నేడు గుంటూరు నగరంలో సుమారు 10లక్షలకు పైగా జనాభా ఉంది. కాబట్టి కొత్త బ్రిడ్జి నిర్మాణం కోసం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని మీద్వారా సంబంధిత మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, గుంటూరు శ్యామలానగర్ రైల్ అండర్ బ్రిడ్జి నిర్మాణం అంశం కూడా పెండింగ్‌లో ఉందని చెబుతున్నారు. గుంటూరులో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉండడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కేంద్రప్రభుత్వంతో సంప్రదించి ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం కూడా నిధులు మంజూరు చేయించి శ్యామలానగర్ రైల్ అండర్ బ్రిడ్జి పనులను కూడా చేపట్టాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కాకాణి గోవర్ధన్‌రెడ్డి(SRI KAKANI GOVARDHANREDDY): అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన అన్ని విషయాలను నోట్ చేసుకున్నాను. వాటన్నింటినీ పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీద్వారా తెలియజేస్తున్నాను.

మ.1.00

శ్రీ గొల్ల బాబూరావు (SRI GOLLA BABURAO) (పాయకరావుపేట): అధ్యక్షా, పాయకరావుపేట నియోజకవర్గంలో సుమారు 35వేల మంది మత్స్యకారులు ఉన్నారు, వారంతా తీరప్రాంతంలో నివసిస్తున్నారు. వారి జీవనోపాధికి ఈ మధ్య కాలంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఫిష్ ల్యాండ్ సెంటర్‌ను, ఒక జెట్టీని మంజూరు చేయడం జరిగింది. అందుకు మీద్వారా వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయి. మత్స్యకారులకు అటవీ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు ఉన్నాయి వాటిని పరిష్కరించాల్సి ఉంది. ఆ సమస్యల్ని పరిష్కరించి గౌరవ ముఖ్యమంత్రిగారితో ఫౌండేషన్ స్టోన్ వేయించి మత్స్యకారుల జీవనోపాధిని మరింతగా పెంపొందించవల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాను.

అధ్యక్షా, మా నియోజకవర్గం కొటారుట్ల మండలంలోని పొందూరు గ్రామంలో సుమారు ఏడు సంవత్సరాల క్రితం పంచాయతీరాజ్ రోడ్డులో కట్టిన బ్రిడ్జ్ కూలిపోయే స్థితిలో ఉంది. ఆ బ్రిడ్జ్ పునర్‌నిర్మాణం చేయాలని గత మూడు సంవత్సరాలుగా గౌరవ ముఖ్యమంత్రిగారిని, మంత్రిగారిని, పంచాయతీరాజ్ ఈఎన్‌సీ గారిని, వేడుకుంటున్నాను. ఆ బ్రిడ్జ్ నిర్మాణానికి సుమారు మూడు నుండి నాలుగు కోట్ల రూపాయలు ఖర్చు కాగలదు. ఆ బ్రిడ్జ్ నిర్మాణం వలన నాలుగైదు గ్రామాలకు రహదారి

ప్రయోజనం కలుగుతుంది. విద్యార్థులు స్కూలుకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. నా అభ్యర్థనను మన్నించి తొందరగా బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మీ ద్వారా పంచాయతీరాజ్ డిపార్టుమెంట్‌ను కోరుతున్నాను.

అధ్యక్షా, మూడవ సమస్య ఏమంటే, ఆర్‌అండ్‌బీ రహదారుల విషయానికి వస్తే, మా నియోజకవర్గం అడ్డ రోడ్ నుండి నర్సీపట్నంకు వెళ్లే రోడ్డు సుమారు 15 కిలో మీటర్ల మేరకు పాడైపోయిన రోడ్డును బాగు చేయాల్సి ఉన్నా కాంట్రాక్టర్లు రావడం లేదు, వచ్చిన కాంట్రాక్టర్లు కూడా పనులు చేపట్టేందుకు ఉత్సాహం చూపడం లేదంటూ సాకులు చెబుతున్నారు. కనీసం తాత్కాలిక మరమ్మతులనైనా చేపట్టాల్సిందిగా మీ ద్వారా ఆర్‌అండ్‌బీ మంత్రిగారిని వేడుకుంటున్నాను.

శ్రీ కాకాణి గోవర్ధన్‌రెడ్డి (SRI KAKANI GOVARDHANREDDY): గౌరవ సభ్యులు చెప్పిన విషయాల్ని నోట్ చేసుకున్నాను. పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ పుప్పాల శ్రీనివాసరావు (SRI PUPPALA SRINIVASARAO (ఉంగుటూరు): అధ్యక్షా, మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. లూజ్ సాయిల్ కలిగిన ప్రాంతం మా కొల్లేరు ప్రాంతం. కాబట్టి అక్కడ రహదారులకు తరచూ మరమ్మతులు చేసుకోవడం జరుగుతోంది. ప్రస్తుతం ప్రభుత్వం నుండి ఆ రహదారుల మరమ్మతులకు శాంక్షన్స్ వచ్చినందుకు మీ ద్వారా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము. అయినప్పటికీ పంచాయతీరాజ్ లింక్ రోడ్లు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. ఆ రహదారులను కూడా పునర్‌నిర్మాణం చేయాల్సిందిగా మీ ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేసుకుంటున్నాను. అలాగే గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతిష్టాత్మకంగా వైఎస్ఆర్ జగనన్న కాలనీలను ఏర్పాటుచేశారు. అక్కడ సుమారు 50 నుండి 60 శాతం వరకు ఇళ్ల నిర్మాణం కొనసాగుతోంది. లూజ్ సాయిల్ అయినందున, అధిక సంఖ్యలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన కారణంగా అంతర్గత రహదారుల నిర్మాణంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. శాంక్షన్స్ ఇచ్చి అంతర్గత రహదారులను నిర్మించాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, రాజశేఖరరెడ్డి గారి పరిపాలనా కాలంలో చేపట్టిన ఇందిరమ్మ కాలనీల్లో మౌలికసదుపాయాలు లేని కారణంగా ఇల్లు నిర్మించుకున్నప్పటికీ ఆ ఇళ్లల్లో చేరడానికి లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇందిరమ్మ కాలనీలలో అంతర్గత రహదారుల నిర్మాణంతోపాటు ఇతర మౌలికసదుపాయాలను సమకూర్చాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. నిధులు మంజూరు చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గత ప్రభుత్వంలో ఇళ్ల నిర్మాణాలు కొనసాగలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరవాత సుమారు 18 లక్షల ఇళ్లు ముఖ్యమంత్రి గారు శాంక్షన్ చేసి గొప్పగా ఇళ్లు నిర్మిస్తున్నారు. ఇంటి స్థలాలు పొంది ఇల్లు నిర్మించుకోవాల్సిన వారు, సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకుందామనుకున్నవారు ఇళ్లు నిర్మించుకునేందుకు ముందుకు వస్తున్నారు. అంటువంటి

వారిని దృష్టిలో ఉంచుకుని కొత్త ఇళ్లు నిర్మించుకునేందుకు వీలుగా మరికొన్ని ఇళ్లకు శాంక్షన్స్ ఇవ్వాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కాకాణి గోవర్ధన్‌రెడ్డి (SRI KAKANI GOVARDHANREDDY): గౌరవ సభ్యులు చెప్పిన విషయాలన్నీ నోట్ చేసుకున్నాను. పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ అలజంగి జోగారావు (SRI ALAJANGI JOGARAO) (పార్వతీపురం): ధన్యవాదాలు అధ్యక్షా, పార్వతీపురం పట్టణానికి 1960లో రక్షిత మంచినీటి సరఫరాను ఏర్పాటుచేయడం జరిగింది. ప్రస్తుతం పట్టణంలో జనసాంద్రత పెరిగింది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు మున్సిపల్ శాఖ మంత్రిగారి దృష్టికి తీసుకురాగా ₹63 కోట్లు మంజూరు చేశారు. టెండర్లు పిలిచిన తరవాత మూడు కోట్లతో పైప్ లైన్ నిర్మాణం చేపట్టాల్సి ఉండగా ఇప్పటివరకు పనులు పూర్తి కాలేదు. పార్వతీపురం పట్టణ ప్రజలకు మంచినీటి సమస్య లేకుండా చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. గౌరవ మంత్రిగారు చొరవ తీసుకుని పనులు పూర్తిచేసి పార్వతీపురం పట్టణ ప్రజల మంచినీటి సమస్యను తీర్చవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, మా నియోజకవర్గంలోని బలిజపేట మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుచేస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రజా సంకల్పయాత్రలో అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించడం జరిగింది. త్వరితగతిన డిగ్రీ కళాశాలను ఏర్పాటుచేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కాకాణి గోవర్ధన్‌రెడ్డి (SRI KAKANI GOVARDHANREDDY): గౌరవ సభ్యులు చెప్పిన విషయాలన్నీ నోట్ చేసుకున్నాను. పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ వెల్లంపల్లి శ్రీనివాసరావు (SRI VELLAMPALLI SRINIVASRAO)(విజయవాడ పశ్చిమం): అధ్యక్షా, విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో నగరాలు అనే కమ్యూనిటీ ఉంది. వారికి అన్ని విధాలుగా మంచి జరిగేందుకు గతంలో రాజశేఖరరెడ్డి గారు వెనుకబడిన కులాల జాబితాలో ఆ కమ్యూనిటీని చేర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గత పాత నాలుగు జిల్లాలలోని నగరాల కమ్యూనిటీని మాత్రమే బీసీలుగా గుర్తించడం జరిగింది. వీరంతా గౌరవ ముఖ్యమంత్రిగారిని కలిసినప్పుడు మిగిలిన జిల్లాల్లోని నగరాల కమ్యూనిటీని కూడా బీసీ కులాల జాబితాలోకి తీసుకు రాగలమని చెప్పి, ఫైల్ కదిలింది. గౌరవ మంత్రిగారు చొరవ తీసుకుని రాష్ట్రంలోని మిగిలిన జిల్లాలలో కూడా నగరాల కమ్యూనిటీని బీసీ కులాల జాబితాలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కాకాణి గోవర్ధన్‌రెడ్డి (SRI KAKANI GOVARDHANREDDY)ః గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

MR.SPEAKER: Now, the House is adjourned to meet again at 09.00AM tomorrow.

(The House then adjourned at 01.09 PM to meet again at 09.00 AM on Friday, the 22nd September, 2023.)

***

“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”